# సంపాదకీయం

## రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగిందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్-1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌలిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు. బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచరణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

## అగ్నిప్రమాదంలో వరిపొలం దగ్ధం

పెద్దపల్లి,మే21(సాక్ష్యం): కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేటలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన పుల్లూరి సాగర్ కు చెందిన 1.20 గుంటల వరి పొలం మంటల్లో కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపాడు. సాగర్ కు గ్రామ శివారులో ఎకరా 20గుంటల వరి పొలం ఉంది. హార్వెస్టర్లు రాక పొలం కోయలేదు. గురువారం ఉదయం ఓ గ్రామానికి చెందిన హార్వెస్టర్ పొలం కోయడానికి రాగా అప్పటికే మంటల్లో కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్షా యాభైవేల ఆస్తినష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు. గ్రామ శివారులో మిట్ట మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యకాలుకు నిప్పంటించడంతో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, తాటిచెట్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. రూ.లక్షల్లో ఆస్థినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. గ్రామస్తులు ఫైర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. ఫైర్ ఇంజన్ వచ్చే సరికి పొలం మొత్తం మంటల్లో బూడిదైంది. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎబోలా వైరస్ విజృంభణ

మొదటిపేజీ తరువాయి..

దక్షిణ సూడాన్ వంటి దేశాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఈ పరిణామాల నడుమ దిల్లీ వేదికగా ఈ నెల 28-31 తేదీల మధ్య జరగాల్సిన 'ఇండియా- ఆఫ్రికా ఫోరమ్ సమిట్' వాయిదా పడింది. భారత్, ఆఫ్రికన్ యూనియన్ కలిసి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కొత్త తేదీలను పరస్పర సంప్రదింపుల ద్వారా ఖరారు చేస్తామని తెలిపింది. ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి సంబంధించి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఆఫ్రికా సీడీసీ, సంబంధిత సంస్థలకు మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ పేర్కొంది. మరోవైపు.. ఎబోలా వైరస్ వ్యవహారంలో దిల్లీ ఎయిర్‌పోర్టు అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేసిన విషయం తెలిసిందే. కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీరసం, కండరాల నొప్పులు తదితర సమస్యలు కనిపిస్తే వెంటనే ఎయిర్‌పోర్టు వైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎబోలా కారణంగా ఇప్పటివరకు 139 మంది మృతి చెందారు. దాదాపు 600 అనుమానిత కేసులను గుర్తించారు. కాంగోలో వైరస్ వ్యాప్తిని ఎదుర్కొనేందుకు తమకు మరింత సామగ్రి, సిబ్బంది అవసరమని అధికార వర్గాలు, సహాయక బృందాలు కోరాయి. మొదటి మరణం నమోదైన బునియా ప్రాంతానికి దాదాపు 20 టన్నుల సహాయ సామగ్రిని తరలించినప్పటికీ.. ఐసొలేషన్ గదుల కొరత కారణంగా వైద్యులు సాధారణ వార్డుల్లోనే ఎబోలా అనుమానిత రోగులకు చికిత్స అందిస్తున్నారు.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

మొదటిపేజీ తరువాయి..

మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

## రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

**అధికారులతో గవర్నర్ మల్హోత్రా మంతనాలు**

ముంబయి,మే21(సాక్ష్యం): రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే, గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ట ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

## లోన్ రికవరీ ఆగడాలకు కళ్లెం

మొదటిపేజీ తరువాయి..

ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది. వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయకూడదని పేర్కొంది. ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్స్ట్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/ వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ

మొదటిపేజీ తరువాయి..

రాంచందర్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్‌లో గోవుల అక్రమ రవాణా, వధ జరుగుతోందని అన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ కొందరు కావాలనే వాటిని ఉల్లంఘిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గోవధ జరుగుతోందని రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోమాత రక్షణ కోసం శాంతియుతంగా పనిచేస్తున్న గోరక్షకులు, బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. గోరక్షకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ కార్యకర్తలపై విధించిన బైండోవర్ చర్యలను వెంటనే రద్దు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా రాంచందర్ రావు సూచించారు. గోవధకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ÷రిలిలీసులు పక్షపాత ధోరణిని విడిచిపెట్టి చట్టాన్ని అందరికీ సమానంగా అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విజ్ఞప్తి చేశారు. గోమాత హిందువుల జీవన విధానంలో పవిత్రమైన భాగమని, పండుగల పేరుతో గోవధ చేస్తే సహించబోమని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే శక్తులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

## ఎంజేపి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

**పూలే గురుకుల పాఠశాలల ఫలితాలపై సమీక్షలో మంత్రి పొన్నం**

హైదరాబాద్,మే21(సాక్ష్యం): మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం





పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందిం చడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయుల తోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థవంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అ÷-దదె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు.టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు.ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహరించాలి..పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించాలన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు.

అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినందించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరిం చారు. 35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడి యట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.

## తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వాన

మొదటిపేజీ తరువాయి..

ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బాబోయో ఎండ అనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆకాశం నుంచి నిప్పుల వర్షం కురిపిస్తున్నాడా అన్నట్లుగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5, సూర్యాపేట జిల్లా మునగాలలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్కాపురం జిల్లా కనిగిరిలో అత్యధికంగా 48.3 డిగ్రీలు నమోదు కాగా, కృష్ణా జిల్లా కంకిపాడులో 47.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా చింతలపూడిలో 47.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు, పల్నాడు జిల్లా అచ్చంపేటలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో 47.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఏపీలోని



వేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా)ల్లో 47.6 డిగ్రీలు, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు, నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5, కావలి (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. 20 జిల్లాల్లోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం వరకు ఎండల తీవ్రత కొనసాగనుందని అధికారులు తెలిపారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లిలో 46.4, మహబూబాబాద్ జిల్లా కురవిలో 46.3, ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో 46.2, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్‌లో 46.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. భానుడి భగభగలతో జనం ఇంటి నుంచి కాలు బయట పెట్టడానికి భయపడుతున్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎండలకు హడలిపోతున్నారు. గత వారం నుంచి ఉదయం మొదలు కొని సాయంత్రం వరకూ తీవ్రమైన ఉక్కపోతతో పాటు సెగలు కక్కే ఎండే కనిపిస్తూ ఉండటంతో సాధారణమైన పనులు చేసుకోవడానికి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఎండలకు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఏసీలు ఉన్న వారు ఏసీ చాటను, ఫ్యాన్లు ఉన్నవారు ఫ్యాన్ల మాటునే సేద తీరుతూ ఊపిరి పీల్చుకుంటున్నారు. సాయంత్రం ఆరు దాటితే గానీ ఎండ తీవ్రత తగ్గకపోవడంతో ఈ ఎండల నుంచి ఎప్పుడు ఉపశమనం పొందుతామా అని ఎదురుచూస్తున్నారు ప్రజలు.

## రాగాన్నగూడెం శివారులో అగ్నితాండవం

### ఎగిసి పడుతున్న మంటలు.. కాలిపోతున్న మోటార్లు, పైప్‌లైన్లు!

రాయపర్తి, మే 21,(సాక్ష్యం న్యూస్): రాయపర్తి మండలం రాగాన్నగూడెం గ్రామ శివారులో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వేసవి ఎండలకు పొలాల్లోని ఎండిన గడ్డి వల్ల భారీగా ఎగసి పడుతున్న మంటలతో అగ్ని తాండావిస్తుంది గ్రామస్తులు భయందోళనకు




చెందుతున్నట్లు గ్రామస్యులు ద్వారా సమాచారం . సమాచారం ఇచ్చినా సమయానికి రాని ఫైర్ ఇంజన్ రాలేదని వాపోతున్నారు. సమాచారం అందుకున్న ఎఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే దగ్గరలో ఉన్న మోటార్ల సహాయం తో మరి కొందరి రైతుల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు . పక్క పొలాల్లోకి విస్తరిస్తున్న మంటల వల్ల రైతుల విద్యుత్ మోటార్లు, పైప్‌లైన్లు కాలిబూడిదవుంటున్నట్లు . రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... !

## హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

### 19 తీర్మానాలకు పోలిట్ బ్యూరో ఆమోదం
### టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి

అమరావతి,మే21: హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా



చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో వినిపించాల న్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికి అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చ జరగాలన్నారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. సమయపాలన పాటించాలని.. ప్రతి వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలని ఆదేశించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ

### వేసవి సెలవులతో భక్తుల రాక
### దర్శనానికి 24గంటలకు పైగా సమయం

తిరుమల,మే21: వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్ రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు. తితిదే యంత్రాంగం సమన్వయంతో భక్తులకు దర్శనం కల్పించేందుకు 24 గంటలూ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్ అధికారులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో అధికారులు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడం లేదు.

## చంద్రగిరి మండలంలో అర్ధరాత్రి ఏనుగుల బీభత్సం

తిరుపతి,మే21: తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం రంగంపేట దగ్గర నాగపట్ల ప్రాంతం, రాగిమానుగుంటలో ఏనుగుల గుంపు బుధవారం రాత్రి బీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి మామిడి తోటలోకి వచ్చిన ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం చేసాయి. ఏనుగుల గుంపు గ్రామ పరిసరాల్లోకి చొరబడి, అర్ధరాత్రి ఏనుగులు పంట పొలాల్లో భీకర శబ్దాలతో గీంకరిస్తుండగా, గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైతుల మామిడి తోట, ఫెన్సింగ్ కూసాలు, నీటి పైపులను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయి. మూడు రోజులుగా నాగపట్లలోనే గజరాజులు చేరినట్లు రైతులు అనుమానిస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు. అటవీశాఖ అధికారులు ఏనుగుల అటవీప్రాంతంలోకి తరిమేందుకు, బాణా సంచా పేలుస్తూ, డప్పు శబ్దాలతో ప్రయత్నించారు. పంట నష్టం తప్ప ఎటువంటి ప్రమాదం జరగలేదు. గ్రామస్తులు రాత్రిపూట బయటకు రాకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అటవీశాఖ అధికారులు తెలియజేసారు.

## ఎపిలో భారీ పెట్టుబడులపై బాబు ఫోకస్

### ఒప్పంద ప్రాజెక్టులు త్వరగా పూర్తికావాలి
### వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
### మంత్రుల కమిటీతో భేటీలో సిఎం సూచనలు

అమరావతి,మే21: విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు.
భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు.



పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.
విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'స్త్రీ శక్తి' థీమ్‌తో 2026 మహానాడు నిర్వహణ

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చర్చ
### పెట్టుబడులు, యువతకు అవకాశాలపైనా ప్రస్తావన
### టిడిపి పోలిట్ బ్యూరోలో పలు అంశాలపై చర్చ

అమరావతి,మే21: 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని పొలిట్‌బ్యూరో టిడిపి నిర్ణయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు మహిళా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు, మహిళల భాగస్వామ్యంతో అమలు చేసిన కార్యక్రమాలను మహానాడు వేదికగా ప్రజలకు తెలియజేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. మహిళల భాగస్వామ్యంతోనే ప్రతి సంక్షేమ పథకాన్ని రూపొందించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలపై మహానాడులో సమగ్ర చర్చ జరగాలని దిశానిర్దేశం చేశారు. తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం గురువారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగింది. నూతన కార్యవర్గం, పొలిట్‌బ్యూరో



నియామకం తర్వాత తొలిసారి ఈ భేటీ జరిగింది. ఈ సమావేశానికి వర్చువల్‌గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ భేటీలో మహానాడు నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహానాడు వేదికగా చేపట్టాల్సిన తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంపై విస్తృతంగా చర్చించారు. ఈసారి మహానాడులో మొత్తం 20 కీలక తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన 10 తీర్మానాలు, తెలంగాణకు సంబంధించిన 4 తీర్మానాలు, అండమాన్‌కు సంబంధించిన ఒక తీర్మానం, ఉమ్మడి అంశాలపై 4 తీర్మానాలు, రాజకీయ తీర్మానాలు ఉండనున్నాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడులు, మహిళా సాధికారత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లేలా మహానాడును నిర్వహించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమానికి రెండు రోజుల ముందే ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అగ్రనాయకత్వం నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు అందరినీ మహానాడులో భాగస్వాములను చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మహానాడు ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని అన్ని క్లస్టర్లలో దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహాలకు నివాళులు అర్పించి కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే ఎన్టీఆర్ సిద్ధాంతాలు, తెలుగుదేశం పార్టీ చరిత్రను నేటి తరానికి తెలియజేసేలా ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన రాజకీయ, సామాజిక మార్పులను మహానాడు వేదికగా ప్రదర్శించాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. పొలిట్ బ్యూరో సమావేశంలో వైసీపీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్న 'గొడ్డలి పార్టీ కుట్రలను' మహానాడు వేదికగా ప్రజల ముందుంచాలని నిర్ణయించారు. అలాగే 'నా దేశం-నా బాధ్యత' పేరుతో పొదుపు చర్యలు, సామాజిక బాధ్యతలపై ప్రత్యేక చర్చలు నిర్వహించనున్నారు.

## చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

### మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా
### ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు
### స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు
### పెట్రో, డీజిల్ కొంతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం
### మిడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్

అమరావతి,మే21: చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం



అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ÷వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014-19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్‌పై ఉన్న పన్నులను తగ్గించి ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని జగన్ గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని అన్నారు. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్‌పై ఇప్పటికే రూ.4 వరకు అదనపు భారం పెరిగిందని ఆరోపించిన జగన్, చంద్రబాబు గతంలో చెప్పిన మాటల ప్రకారం ఇప్పుడు లీటర్‌కు కనీసం రూ.8 తగ్గించాలి కదా అని ప్రశ్నించారు. ÷ాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పెట్రోలు, డీజిల్ కొరతపై కూడా జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఏప్రిల్ చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెట్రోలు బంకుల వద్ద బారులు తీరారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలు తీర్చాల్సిన ముఖ్యమంత్రి, అమరావతి కాంట్రాక్టర్లకు రిటైల్ అవుట్‌లెట్ల నుంచి పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. బల్క్‌లో డీజిల్ కొనుగోలు చేస్తే ధర రూ.150 పైగా ఉంటుందని, కానీ రిటైల్ ధర రూ.101 మాత్రమే ఉండటంతో కొందరికి లాభం చేకూర్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించిందని జగన్ తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్ల నుంచి కమర్షియల్ అవసరాలకు ఇంధనం వాడకూడదని కేంద్రం స్పష్టం చేస్తూ రాష్ట్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా సంక్షోభ సమయంలో కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారని ప్రభుత్వం పై జగన్ విమర్శలు గుప్పించారు.

మణుగూరు– రామగుండం రైల్వే లైన్‌కు

# ఆమోదం?

మొదటిపేజీ తరువాయి..

దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు–రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటిఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# పుష్కర శోభ

మొదటిపేజీ తరువాయి..

పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.



మణుగూరు– రామగుండం రైల్వే లైన్‌కు

# ఆమోదం?

మొదటిపేజీ తరువాయి..

దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు–రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టులపై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు. హైదరాబాద్ నగరంతో పాటుగా, చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు కీలకమైన రవాణా సౌకర్యంగా ఉన్న విషయంపై మాట్లాడారు. టైమింగ్స్ రెగ్యులరైజేషన్, సౌకర్యాలను మరింత మెరుగు పరిచేలా చొరవ తీసుకోవాలని తాను కోరానని.. దీనికి కేంద్ర రైల్వేమంత్రి సానుకూలంగా స్పందించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తదనుగుణంగా ఎంఎంటిఎస్ మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకుంటామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, హైస్పీడ్ రైల్ కారిడార్ పనుల పురోగతి తదితర అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో తెలంగాణలో రైల్వేల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లోనూ రైల్వేనెట్‌వర్క్ పెంచడం, ప్రజలకు సౌకర్యాల అభివృద్ధిలో పూర్తి సహకారం ఉంటుందని రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

ఫలించిన కార్మికుల

# సుదీర్ఘ నిరీక్షణ

హైదరాబాద్,మే21(సాక్షి): కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి




కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వ ర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చ ర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకు న్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది.

మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం.

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

హైదరాబాద్,మే21(సాక్షి): దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. 'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా



రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు.

మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం

మొదటిపేజీ తరువాయి..

ధాన్యం తగలబెట్టుకుంటున్నా తండ్లాట తీర్చరా అని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.కొనుగోలు కేంద్రాల్లో ఈ మరణ మృదంగ మేంటని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్డెక్కని రైతు లేడు.. రాస్తారోకో జరగని రహదారి లేదని అన్నారు. ఇవాళ బూతులు తిడుతున్న రైతులే.. రేపు వాతలు పెడతారని హెచ్చరించారు. కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు రైతు చేతిలోనే కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. రైతుకు రక్షణగా కేసీఆర్ అమలుచేసిన ఒక్కో పథకానికి గత రెండేన్నరేళ్లుగా పాతరేసిన మీరు మీ చేతకానితనంతో అన్నదాత వెన్నువిరిచారు.ఇవాళ మీ అరాచక పాలన ఆనవాళ్లు పరాకాష్టకు చేరాయి. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే దిక్కులేక రెండునెలలుగా రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆర్థనాదాలు చేస్తున్నారు. చేతకాని మీ సర్కారు నిర్వాకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా ఏ మూలన చూసినా ఈరోజు రైతులు నిత్యం ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పంట అమ్ముకుందామనే ఆశతో వచ్చిన రైతులు రోజుల తరబడి పడిగాపులు పడలేక కొనుగోలు కేంద్రాల్లోనే గుండెపగిలి కుప్పకూలుతున్నా మీ సర్కారుకు చీమకుట్టినట్టు కూడా లేదు. 70 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టడంలో మీకున్న శ్రద్ధలో ఒక్క శాతం రైతులపై పెట్టి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. మీ కుర్చీని కాపాడుకోవడానికి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనాలన్న సోయి మాత్రం మీలో కనిపించడం లేదు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద దాదాపు పదిమంది రైతులు వడదెబ్బకు తోడు సర్కారు చేసిన ద్రోహానికి తమ నిండు ప్రాణాలు కోల్పోయారు. ధాన్యం కుప్పలు మీ అసమర్థతకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విలువైన భూములను తెగనమ్మి వేలకోట్లు దోచుకోవాలన్న ఉత్సాహం తప్ప రైతుల పంటలను కొనాలన్న ధ్యాస మీలో ఏమాత్రం కనిపించడం లేదు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా అనేక జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రోజుకు కనీసం ఒక్కటంటే ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదు. చివరికి గన్నీ బ్యాగు కోసం రైతులే 50 రూపాయల చొప్పున డిపాజిట్ చేసే దుస్థితి తెచ్చినందుకు మీరు, మీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి.అన్నదాతలు అడుగడుగడునా పడిగాపులు పడుతుంటే వాటిని వదిలేసి, పర్యాటక వారోత్సవాలు నిర్వహించాలన్న మీ సర్కారుకు ప్రాధాన్యతలే కాదు, చివరికి పోయి కూడా లేదని తేలిపోయింది.కేసీఆర్ హయాంలో మూడు నెల ముందు నుంచే పంటల కొనుగోలు ప్రణాళికలను పకడ్బందీగా అమలుచేసే వారు. గన్నీ బ్యాగుల నుంచి మొదలుకుని రైతుల ఖాతాల్లో పంట డబ్బులు సకాలంలో జమ అయ్యేదాకా నిరంతర సమీక్షలతో పర్యవేక్షించేవారు. కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి తమ పంటను కాపాడుకునేందుకు చివరికి టార్పాలిన్లు కూడా సమకూర్చలేని మీ కాంగ్రెస్ సర్కారు ఉండి రైతులకు ఏం ప్రయోజనం అన్నారు.60 రోజులు గడిచినా కొనుగోలు కేంద్రాల్లో కాంటా పెట్టని కాంగ్రెస్ సర్కారుకు మరణశాసనం రాసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రమంతా రైతుల నిరసనలు హోరెత్తుతున్న ఈ తరుణంలో 23న నిర్వహించే కేబినెట్ సమావేశంలోనైనా లెంపలేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టండని కెటిఆర్ తన లేఖలో కోరారు.

# పాక్‌లోనే పహల్గాం దాడికి పథకం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రంగానే సాగిందనేందుకు బలమైన సాక్ష్యాలతో ఎన్ఐఏ బహిర్గతం చేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ఈ దాడికి తామే బాధ్యులమంటూ లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ దాడికి వ్యూహ రచన నుంచి టీఆర్ఎఫ్ చేసిన ఈ ప్రకటన వరకు అంతా పాకిస్థాన్‌లోనే జరిగిందని వివరించింది. అందుకు సంబంధించిన ఫోన్ కాల్స్, ఐపీ అడ్రాస్ తదితర అంశాలను ఈ ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ పొందుపరిచింది. ఈ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఫైజల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్ఘానీల ఐపీ అడ్రస్, ఫోన్ నెంబర్లతోపాటు ఇతర ఆధారాలన్నీ పాక్‌లోని ఈ దాడి వెనుక సూత్రధారులతో వీరికి సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. సైనిక బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'లో ఈ ముగ్గురు ఉగ్రదాలను కాల్చి చంపాయి. వారి నుంచి మొబైళ్లు స్వాధీనం చేసుకున్నాయి. అవి పాక్‌లోనే కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ మొబైల్ ఫోన్లు.. లాహోర్, కరాచీలో కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. 2025, ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలోకి ఉగ్రవాదులు ప్రవేశించి.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం 25 మంది మరణించారు. ఈ కాల్పుల ఘటనకు తామే బాధ్యులమని లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. అది కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. దీనిపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గింది. ఈ టీఆర్ఎఫ్ ప్రకటనపై కూడా ఎన్ఐఏ విచారణ జరిపింది. ఇవి కూడా పాకిస్థాన్ నుంచే వచ్చాయని వివరించింది. ఉగ్రదాడికి టీఆర్ఎఫ్‌కు చెందిన ఉగ్రవాది సైపుల్లా అలియాస్ సాదిజ్ జాట్ కీలక సూత్రధారి అని ఎన్ఐఏ స్పష్టం చేసింది. అతడి ఆదేశాల మేరకే తీవ్రవాదులు బైసరన్ లోయలో రెక్కి నిర్వహించారని తన ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ వెల్లడించింది. ఈ దాడి జరిగిన రోజు.. ఆ తీవ్రవాదులతో సైపుల్లా నిరంతరం చర్చలు జరిపినట్లు గుర్తించామని ఎన్ఐఏ తెలిపింది. అంతేకాకుండా ఈ దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలనే అంశాన్ని కూడా ఉగ్రవాదులకి సైపుల్లా వివరించినట్లు ఎన్ఐఏ తెలిపింది. అంశాలన్నీ ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని పాక్ స్పష్టం చేసింది. భారత్ తమపై కావాలని ఆరోపణలు చేస్తుందంటూ ప్రపంచానికి పాక్ చాటే ప్రయత్నం చేసింది. కానీ అంత మందిని పొట్టనపెట్టుకున్న ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయం ఉందని ఎన్ఐఏ తన దర్యాప్తులో నిగ్గు తేల్చింది.

## ఓయూ సీఈ స్మార్ట్‌బ్రిడ్జ్ మధ్య అవగాహన ఒప్పందం

– విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు




**సికింద్రాబాద్, మే 21 (సాక్ష్యం)** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల, స్మార్ట్‌బ్రిడ్జ్ సంస్థ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే లక్ష్యంతో అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యం ద్వారా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో వర్చువల్ ఇంటర్న్‌షిప్‌లు, హ్యాకథాన్‌లు, అనుభవాత్మక అభ్యాస (ఎక్స్‌పీరియెన్షియల్ లెర్నింగ్) కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఒప్పందం ఓయూ సీఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో స్మార్ట్‌బ్రిడ్జ్ తరఫున వైస్ ప్రెసిడెంట్ (స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్స్) ఎస్. శ్రీదేవి, లీడ్ యాక్సిలరేటర్ (రోబోటిక్స్ & ఐఓటీ) డా. డి. నరేందర్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు సిద్ధాంతపరమైన విద్యతో పాటు ప్రాయోగిక అనుభవాన్ని అందించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా నిలుస్తుందని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందడంతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో వారు సిద్ధమవుతారని పేర్కొన్నారు. స్మార్ట్‌బ్రిడ్జ్ వ్యవస్థాపకుడు, సీఈఓ కె. అమరేందర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం పరిశ్రమలు--విద్యాసంస్థల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందని అన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ నిపుణుల ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌లు, వాస్తవ ప్రపంచ ప్రాజెక్టులు, పరిశ్రమ ఆధారిత శిక్షణా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా విద్యార్థుల ఉద్యోగావకాశాలు పెరగడంతో పాటు వారి వృత్తి అభివృద్ధికి కూడా గణనీయమైన దోహదం అందనుంది.

## మల్కాజిగిరి కమిషనర్‌ను కలిసిన బీజేపీ ప్రతినిధి బృందం

– ఉప్పల్ నియోజకవర్గ ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చ



**ఉప్పల్, మే 21 (సాక్ష్యం):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో బీజేపీ ప్రతినిధి బృందం కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించింది. ఈ సమావేశంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్‌తో పాటు బేతి సుభాష్ రెడ్డి, గొరిగె కృష్ణ, పోతగాని గోపాల్ గౌడ్, అంబటి వెంకటాచలం, తిండేరు హనుమంతరావు, జి. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో పారిశుద్ధ్య సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, దోమల నివారణ చర్యలు, జనాభా లెక్కలు, త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ కార్యక్రమం, ఇంటి నంబర్ల కేటాయింపు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై కమిషనర్‌తో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, అనేక పనులు కుంటుపడి నత్తనడకన కొనసాగుతున్నాయని బీజేపీ ప్రతినిధి బృందం కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లింది. ప్రజలకు మౌలిక వసతులు సకాలంలో అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే త్వరలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి బీఎల్‌వోలకు తగిన అవగాహన, నైపుణ్యం లేని సిబ్బందిని నియమించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు మరియు ఇతర విభాగాలకు చెందిన సిబ్బందిని సరైన శిక్షణ లేకుండా ఎస్ఐఆర్ విధుల్లో నియమించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అనుభవం కలిగిన సిబ్బందిని నియమించాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని బీజేపీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

సనత్‌నగర్, బోయిగూడలో వర్ధంతి కార్యక్రమాలు





**సికింద్రాబాద్, మే 21 (సాక్ష్యం):** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా సనత్‌నగర్ నియోజకవర్గంలోని పద్మారావునగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోట నీలిమ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశానికి ఆధునిక సాంకేతికతను పరిచయం చేసిన దార్శనికుడని, యువతకు స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, దేశంలో ఐటీ, టెలికాం విప్లవానికి నాంది పలకడం వంటి కీలక నిర్ణయాలతో ఆయన దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మారావునగర్ డివిజన్ నాయకులు ఎంపీ సునీల్, ఆర్. కృష్ణ, లవ, శ్యామ్, వేదప్రకాశ్ యాదవ్, మోహన్ రావు, యాదవచారి, మనోజ్ కుమార్, రమేష్, జగదీష్, శ్రీకాంత్, బాలకృష్ణ, విజయ్ కుమార్, శంకర్, శ్రీహరి, నారాయణ, శ్రీనివాస్, పాండు, దినేష్, మహేష్, కృష్ణ, సుమన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా న్యూ బోయిగూడలోని ఐడిహెచ్ కాలనీలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి బన్సిలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు చిరంజీవి, నాయకులు ఎం.ఎం. రాజు, నారాయణ, శివ, సాయి సందీప్, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క పోరాటాలతో వయోవృద్ధులకు పలు హక్కులు సాధ్యం

– నాచారం టాస్కా సర్కిల్ నూతన కమిటీ ఎన్నిక





**ఉప్పల్, మే 21 (సాక్ష్యం)** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్క) చేపట్టిన పోరాటాల ఫలితంగానే వయోవృద్ధులు పలు చట్టబద్ధమైన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు సాధించుకోగలిగారని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నరసింహరావు పేర్కొన్నారు. ఇంకా వయోవృద్ధుల సంక్షేమం కోసం సాధించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు. నాచారం ఓల్డ్ విలేజ్ లోని శ్రీ వెంకటేశ్వర భక్త సమాజం భవనంలో గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాచారం సర్కిల్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు అతిథులు ప్రసంగించారు. జేఏసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ పాటల ద్వారా సీనియర్ సిటిజన్లలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమానికి టాస్క జిల్లా అధ్యక్షులు ఎం.వి. రామచంద్రమూర్తి అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎన్. చౌదరి, రాష్ట్ర కార్యదర్శి వెంకయ్య గౌడ్, ఎన్నికల అధికారి రామ్ రెడ్డి, నాచారం టాస్క అధ్యక్షులు ఎం.వి. ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పడాల సాయిబాబా, గౌడెల్లి



సావిత్రి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్క నాచారం సర్కిల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి. ఆంజనేయ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పడాల సాయిబాబా, ఉపాధ్యక్షులుగా కొమ్మగాళ్ల వెంకటేష్, చెల్లపురం శ్రీరాములు, జాయింట్ సెక్రటరీగా ఎం.డి. రజాక్, ఖజాంచీగా ఎం. రంగారెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా ఈసీ సభ్యులుగా టీ. కృష్ణ, కేవీ సుబ్బారావు, పి. నరసింహ గౌడ్, బి. మధుసూదన్ రావు, ఎం. శ్రీహరి చారి ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.

### జన్మదిన వేడుకలో పాల్గొన్న జర్నలిస్టులు



**నారాయణఖేడ్, మే 21:( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట గ్రామానికి చెందిన తెలంగాణ వాణి సంగారెడ్డి జిల్లా స్టాఫర్ బుజ్జం ఆంజనేయులు కుమారుడు శ్రీ వర్ధన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారాయణఖేడ్‌కు చెందిన జర్నలిస్టులు ఎం. ఖైసర్, ఫయాజ్, ఇబ్రహీం పాల్గొని శ్రీ వర్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

### సీనియర్ నాయకుడు ఆదం విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**సికింద్రాబాద్, మే (సాక్ష్యం).. 21**..సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఆదం విజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని లాలాపేటకు చెందిన మున్నూరు కాపు సంఘం నాయకుడు ఘర్ష మోహన్ రావు



మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించిన ఘర్ష మోహన్ రావు, ఆదం విజయ్ కుమార్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సంపత్, చందుపట్ల సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాణికేశ్వర్‌నగర్‌లో ఘనంగా దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**సికింద్రాబాద్, మే 21 (సాక్ష్యం)**...దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మాణికేశ్వర్ నగర్ లోకాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. యువత సాధికారత, ఆధునిక భారత నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ వేముల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కె. నరసింహ, ఆలకుంట గణేష్, బి. వెంకటేష్, గండికోట వెంకటేష్, గండికోట కుమార్, వరికుప్పల రవి, లింగయ్య, వరద రాజా, అనిల్ కుమార్, కిషోర్ యాదవ్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**వర్ధన్నపేట డివిజన్ మే 21,(సాక్ష్యం న్యూస్):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ గారుల ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు అని , ఐటీ రంగానికి పునాదులు వేసి మార్గదర్శం చేసి నిరుపేదలకు అండగా నిలిచారు అని కొనియాడారు .యువత భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని కమ్యూనికేషన్ వ్యవస్థ ను తీసుకొచ్చి టెలిఫోన్ విప్లవానికి శ్రీకారం చుట్టారు అని, దళిత, నిమ్న వర్గాల, పిల్లలకు నాణ్యమైన విద్య ను అందించాలనే లక్ష్యంతో 1986 లో జవహర్ నవోదయ స్కూల్ ను తీసుకొచ్చారన్నారు . 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయసు ను 21వయసు ఉన్న నిబంధనలు తొలగించి 18సంవత్సరాల కు కుదించారుఅని ఇలా వయస్సు ను తగ్గించి దేశ యువత కు రాజకీయంగా హక్కులు విస్తరింప చేయడం జరిగిందన్నారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ హోదా కల్పిస్తూ మహిళ రిజర్వేషన్ లకు పునాది వేశారన్నారు. మహిళలకు,ఎస్సీ, ఎస్టీ, బి సి లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలులోకి తీసుకొచ్చిన ఘనత కూడా రాజీవ్ గాంధీ యే అన్నారు. నాడు రాజీవ్ గాంధీ చేపట్టిన చర్యలను ప్రస్తుత నరేంద్ర మోదీ ప్రభుత్వాలు స్ఫూర్తిగా తీసుకుంటే దేశం గర్వించే విధంగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఈగ దామోదర్, ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు నాంపెల్లి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉప అధ్యక్షుడు కుల్ల యాకంతం, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య, ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, కొత్తపెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్, ఇందిరమ్మ కమిటి మెంబర్లు గుంటి కుమారస్వామి, గద్దం సమ్మయ్య గౌడ్, ఎస్సీ సెల్ మండల నాయకులు మరుపట్ల సాయికుమార్, ఎస్టీ సెల్ మండల నాయకులు బాబు లాల్, రామోజీ తండా నాయకులు భూక్యా శంకర్, ఉప్పునూతుల దేవేందర్, భూక్యా చిన్న శంకర్, ఎం డి యాకూబ్, దుప్పెల్లి ఏలీయా, బూడిద శ్రీను, పోషాల మధు, మైదం శ్రీను, మల్లెపాక ఇద్దయ్య తదితర లు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో రాజీవ్ గాంధీ విగ్రహన్ని ఏర్పాటు చేస్తాం

– మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి





**వర్ధన్నపేట డివిజన్ మే 21,(సాక్ష్యం న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రం లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ భారీ విగ్రహన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ సహకారం తో ఏర్పాటు చేస్తామని మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. గురువారం వర్ధన్న పేట అంబేద్కర్ సెంటర్ వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించి ప్రశాంగించారు. భారతదేశంలో కంప్యూటర్ రంగాన్ని అందుబాటులోకి తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారి దే నని వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి అన్నారు. భారత దేశ ప్రజల కోసం గాంధీ కుటుంబీకుల త్యాగాలు మరువలేనివని వారు అన్నారు. తన తుది శ్వాస వరకు భారత ప్రజల అభివృద్ధి కోసం పాటుపడిన రాజీవ్ గాంధీ గారని వారు అన్నారు. ఓటు హక్కు వయసును 21 ఏళు ఉన్నదాన్ని 18 ఏళ్లకు సవరించిన ఘనత శ్రీ రాజీవ్ గాంధీ అని వారు అన్నారు. టెలికాం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత శ్రీ రాజీవ్ గాంధీ గారికి చెందుతుందని వారు అన్నారు. వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ దామోదర్, వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్లు డివిజన్ నాయకులు కలిసి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో చేయనున్నట్లు సారంగపాణి తెలిపారు. ఇంతకు ముందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాల సమర్పించి వారి అభిమానాన్ని చాటుకున్న మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒకటో డివిజన్ కౌన్సిలర్ బెజ్జం పాపారావు, తిరుపల్లి వాణి కుమారస్వామి, చీ కమిలి కీమా నాయక్, దేవేందర్, ఎండి అప్సర్, గంగాధర్ రావు గారు మంచాల రామకృష్ణ గారు అనిమిరెడ్డి రామచంద్రారెడ్డి, రాఖీ ముదిరాజ్ లింగం రజిత రెడ్డి, పాక సుజాత, బక్కతట్ల రాజు యాదవ్, శ్రీనివాస్, మహమ్మద్ సోయల్, బాబులాల్ జన్ను బిక్షపతి, హనుమకొండ సుధాకర్ గారు నందిపాక భాస్కర్, విలసారపు వెంకట్, కొండేటి సాంబయ్య, షేక్ షబ్బీర్, కొండేటి భాస్కర్, శివరాత్రి నరసు, తుమ్మల హరీష్, రంజిత్, కంచర్ల సమ్మయ్య, వర్ధన్నపేట మండలం అండ్ టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ తుమ్మల కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**వర్ధన్నపేట డివిజన్ (పర్వతగిరి) మే 21, (సాక్ష్యం న్యూస్):** పర్వతగిరి మండలంలో పర్వతగిరి , కల్లెడ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించారు. పని చేస్తున్న కూలీల హాజరును తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ కూలీలతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 250 మంది కూలీలు పని చేయాలని, రోజురోజుకూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం 6 గంటలకు పనులు మొదలు పెట్టి 10 గంటల వరకు పని చేయాలని అన్నారు., కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. అలాగే పనిని నాణ్యతతో చేయాలని తెలిపారు. పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, మంచినీరు, మెడికల్ కిట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ లింగమూర్తి, సాయిలు, కూలీలు తదితరులు పాల్గొన్నారు..

## పర్వతగిరి పోలీసులు శభాష్

– ప్రమాదాలు నివారణ కోసం
30 ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు
– ప్రజల భద్రతే తమ లక్ష్యం అంటున్న పోలీసులు

**వర్ధన్నపేట, (పర్వతగిరి) మే 21, (సాక్ష్యం న్యూస్):** ప్రజలు మెచ్చేలా, ప్రజలకు నచ్చేలా, పర్వతగిరి పోలీసు శాఖ వారు



వినూత్నంగా చర్యలు చేపడుతుంటే ప్రజలు శభాష్ పోలీస్ లు అని ప్రశంశ లు కురిపిస్తున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సంప్రీత్ సింగ్, (ఐపీఎస్), ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలోని ప్రధాన రహదారులకు, మూలమలుపు దగ్గర ఇరువైపులా, రోడ్లపై పెరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు 30 ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబందనాలు తప్పక పాటించాలని సూచించారు.. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు అని హెల్మెట్ పెట్టుకోవాలని కోరారు . ఫోర్ వీలర్లు తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలితెలిపారు. మండలంలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల సహకారంతో ఈ బోర్డులను తయారు ఇరువైపులా అమర్చారు. ఎస్ హెచ్ ఓ ప్రవీణ్ మాట్లాడుతూ పర్వతగిరి మండల ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి అని, రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలను స్పీడుగా వెళ్తూ పట్టుబడితే ఫైన్ కట్టి తప్పించుకోగలరు కానీ స్పీడుగా వెళ్ళి బొక్కబోర్లా పడితే ఫైన్ కట్టినా... బతికి బట్టకట్ట లేవు అని హెచ్చరించారు. పర్వతగిరి పోలీస్ వరంగల్ పోలీస్ కమీషనరేట్ అని గమనించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇళ్లకు చేరుకోవచ్చు అన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయకూడదు అని ప్రమాదాలు ఎక్కువగా మూల మలుపులు, స్కూల్ జోన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జరుగుచున్నాయని వాహదారులు అప్రమత్తంగా ఉండి వాహనాలను నడపాలని ఎస్సై కోరారు. అందుకే ఈ బోర్డులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, పర్వతగిరి సర్కిల్ ఇన్ స్పెక్టర్ బి. రాజగోపాల్ సూచనలతో పర్వతగిరి ఎస్ హెచ్ ఓ బి.ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏర్పాట్లను పరిశీలించి శభాష్ అన్నారు.



# కోల్‌కతా ఇంకా ప్లేఆఫ్ రేసులోనే..

ఈడెన్ గార్డెన్స్ వేదికగా తాజాగా ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు విజయం సాధించింది. ముంబయి నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా కేకేఆర్ 6 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే (45 పరుగులు), రోమన్ పావెల్ (30 బంతుల్లో, 40 పరుగులు) రాణించారు. తాజా విజయంతో కోల్‌కతా ప్లేఆఫ్స్ రేసులో నిలిచింది. ఇప్పటికీ ఆ జట్టుకు అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత సీజన్‌లో కేకేఆర్‌కు ఇది ఆరో విజయం. ఇప్పటిదాకా 13 మ్యాచ్‌లు ఆడగా, ఆరింట్లో నెగ్గిన కోల్‌కతా అన్నే మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇంకో మ్యాచ్ (పంజాబ్‌తో) వర్షం కారణంగా రద్దు అయ్యింది. దీంతో కేకేఆర్ ప్రస్తుతం పట్టికలో 13 పాయింట్లతో ఆరో స్థానంలోకి దూసుకొచ్చింది. నెట్ రన్‌రేట్ (౦0.011) పాజిటివ్‌లో ఉండడం కలిసొచ్చే విషయం. కేకేఆర్‌తో పాటుగా రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కూడా రేసులోనే ఉన్నాయి. దీంతో ఒక్క బెర్త్ కోసం ఐదు జట్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. రేసులో ఉన్న టీమ్స్ అన్నీ ఈ లీగ్‌లో ఇంకొక్క మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ క్రమంలోనే కోల్‌కతా తమ చివరి మ్యాచ్ మే 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఈడెన్ గార్డెన్స్‌లో ఆడనుంది. అయితే ఢిల్లీ, చెన్నై కంటే కేకేఆర్‌కు కొద్ది శాతం ఎక్కువగా ఛాన్స్ ఉంది. కోల్‌కతా తమ ఆఖరి మ్యాచ్‌లో ఢిల్లీని కచ్చితంగా ఓడించాలి. దీంతో తమ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి. అప్పుడు ముంబయిపై రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూపై పంజాబ్ కింగ్స్ తమతమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఓడిపోవాలి. అప్పుడు ఈ రాజస్థాన్ (14), పంజాబ్ (13) పాయింట్ల వద్దే ఆగిపోతాయి. అలాగే చెన్నై లాస్ట్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడకుండానే కేకేఆర్ క్వాలిఫై అవ్వవచ్చు! ఒకవేళ వర్షం లేదా మరే ఇతర కారణం చేతనైనా కేకేఆర్ చివరి మ్యాచ్ రద్దయితే ఒక పాయింట్ వస్తుంది. దీంతో కోల్‌కతా 14, ఢిల్లీ 13 పాయింట్లతో లీగ్‌ను ముగిస్తాయి. అప్పుడు కోల్‌కతా ప్లేఆఫ్స్ అవకాశాలు ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటాయి. అప్పుడు నెట్‌రన్‌రేట్ కీలకం అవుతుంది. ఒకవేళ రాజస్థాన్ తమ చివరి మ్యాచ్‌లో నెగ్గితే మాత్రం పరిస్థితి వేరుగా ఉంటుంది. ఆ జట్టే 16 పాయింట్లతో నేరుగా ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్తుంది. అప్పుడు పంజాబ్‌తో సహా, కేకేఆర్, ఢిల్లీ, చెన్నై ఒకేసారి రేసు నుంచి నిష్క్రమిస్తాయి. అది తేలాలంటే మే 24 దాకా ఆగాల్సిందే. ఆ రోజు ముంబయిని రాజస్థాన్ ఢీకొట్టనుంది. ఈ మ్యాచ్ ఫలితం వచ్చేదాకా ప్లే ఆఫ్స్ రేసుపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంటుంది. మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. కర్బిన్ బోష్ 32, హార్దిక్ పాండ్య 26, తిలక్ వర్మ 20 పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో సౌరభ్ దూబే, గ్రీన్, కార్తిక్ త్యాగి తలో రెండు వికెట్లు తీశారు. 148 పరుగుల లక్ష్యాన్ని కోల్‌కతా జట్టు 18.5 ఓవర్లలో ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లలో మనీశ్ పాండే 45, పావెల్ 40, రహానే 21 పరుగులు చేశారు. ముంబయి బౌలర్లలో బోష్ మూడు, దీపక్ చాహర్, బుమ్రా, గజన్‌ఫర్ తలో వికెట్ తీశారు.

# హార్దిక్ పాండ్యాకు షాక్ ఇచ్చిన బీసీసీఐ..

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు గట్టి షాక్ తగిలింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమి చవిచూడటమే కాకుండా, కెప్టెన్ కూడా జరిమానా బారిన పడటంతో ముంబై జట్టుకు కోలుకోలేని దెబ్బ తగిలింది. బుధవారం రాత్రి కోల్‌కతాలోని ప్రసిద్ధ ఈడెన్ గార్డెన్స్ మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ , ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా మైదానంలో ప్రవర్తించిన తీరుపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆటగాళ్లు, సిబ్బంది కోసం రూపొందించిన ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని పాండ్యా ఉల్లంఘించినట్లు మ్యాచ్ రెఫరీ నిర్ధారించారు. వెన్నునొప్పి కారణంగా గత మూడు మ్యాచ్‌లకు దూరమైన హార్దిక్ పాండ్యా, ఈ మ్యాచ్‌తోనే మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయితే, పునరాగమనం చేసిన మొదటి మ్యాచ్‌లోనే ఆయన వివాదంలో చిక్కుకున్నాడు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లోని ఆర్టికల్ 2.2 ప్రకారం.. "మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రికెట్ కిట్ లేదా దుస్తులు, మైదానంలోని పరికరాలు (వికెట్లు, బెయిల్స్ మొదలైనవి) లేదా స్టేడియంకు సంబంధించిన వస్తువులను దుర్వినియోగం చేయడం లేదా వాటిపై కోపం ప్రదర్శించడం" తీవ్రమైన నేరం. హార్దిక్ పాండ్యా ఈ నిబంధననే ఉల్లంఘించినట్లు తేలింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఇన్నింగ్స్ జరుగుతున్న సమయంలో, 10వ ఓవర్ నాల్గవ బంతి వేసిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బౌలింగ్ చేస్తున్న హార్దిక్ పాండ్యా, బంతి వేసి తిరిగి తన రన్-అప్ మార్క్ వైపు వెళ్తున్న క్రమంలో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కోపంతో గట్టిగా వికెట్లపై ఉన్న బెయిల్స్‌ను చేత్తో కిందకు పడేసాడు. ఆయన ప్రదర్శించిన ఈ దూకుడు ప్రవర్తన అటు అంపైర్లతో పాటు మ్యాచ్ అధికారుల దృష్టికి వెళ్లింది. మైదానంలో హార్దిక్ పాండ్యా అంతలా అసహనానికి లోనవడానికి ముంబై ఫీల్డర్ల నిర్లక్ష్యమే కారణమని స్పష్టమవుతోంది. ఆ ఓవర్‌కు ముందే.. పాండ్యా వేసిన బంతికి కేకేఆర్ బ్యాటర్ రోవ్‌మన్ పావెల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను ముంబై ఫీల్డర్లు దీపక్ చాహర్, రాబిన్ మింజ్ వదిలేశారు. పావెల్ ఇచ్చిన టాప్-ఎడ్జ్ క్యాచ్‌ను అందుకోవడానికి వీరిద్దరిలో ఎవరూ చొరవ చూపకపోవడంతో, బంతి వారిద్దరి




మధ్యలో బౌండరీ లైన్ దగ్గర పడింది. అప్పటికి పావెల్ కేవలం 14 పరుగుల (8 బంతుల్లో) వద్ద మాత్రమే ఉన్నాడు. ఈ సులువైన క్యాచ్ మిస్ అవ్వడం పాండ్యాకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ క్యాచ్ డ్రాప్ అయిన వెంటనే, మనీష్ పాండే వరుసగా రెండు ఫోర్లు కొట్టి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. అటు క్యాచ్ మిస్ అవ్వడం, ఇటు వరుసగా ఫోర్లు పడటంతో పాండ్యా తన నిరాశను, కోపాన్ని అణచుకోలేక వికెట్లపై చూపించాడు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ హార్దిక్ పాండ్యాకు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధిస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు ఆయన క్రమశిక్షణా రికార్డులో ఒక డిమెరిట్ పాయింట్ కూడా చేర్చారు. ఐపీఎల్‌లో ఇటువంటి డిమెరిట్ పాయింట్లు పెరిగితే భవిష్యత్తులో మ్యాచ్‌ల నిషేధాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముంబై నిర్దేశించిన 148 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కోల్‌కతా నైట్ రైడర్స్ మరో 6 బంతులు మిగిలి ఉండగానే, 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. క్యాచ్ డ్రాప్ వల్ల బతికిపోయిన రోవ్‌మన్ పావెల్ 30 బంతుల్లో 40 పరుగులు (4 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి ముంబై విజయావకాశాలను దెబ్బతీశాడు. మరోవైపు పిచ్‌పై అద్భుతంగా రాణించిన మనీష్ పాండే 33 బంతుల్లో 45 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు బౌలింగ్ చేసి వికెట్లేమీ పడగొట్టకుండా 13 పరుగులు ఇచ్చాడు. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో 9వ ఓటమిని మూటగట్టుకుంది. ముంబై జట్టు ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా తప్పుకోగా, ఈ విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్ ప్లేఆఫ్స్ రేసులో తన ఆశలను సజీవంగా ఉంచుకుంది.



## సారా టెండూల్కర్‌కు అవమానం

సెలబ్రిటీలను కొందరు ప్రశాంతంగా ఉంచడం లేదు. నిత్యం ఏదో ఒక వివాదం సృష్టిస్తున్నారు. తాజాగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ ఫొటోలు, వీడియోలు పోస్టు చేయడం తీవ్ర దుమారం రేపింది. అంతేకాకుండా ఆమె వదినపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో అతడిపై సారాతోపాటు నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యవహారంపై సారా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసహ్యంగా మాట్లాడుతున్నారని మండిపడుతూ వెంటనే డిలీట్ చేయాలని కోరారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ముంబైలో నివసిస్తున్నారు. సచిన్ కుమార్తె కావడంతోపాటు ఆమె నిత్యం సోషల్ మీడియాలో తన ఫొటోలు, తనకు సంబంధించిన విశేషాలు పంచుకుంటుండడంతో ఆమెకు అభిమానులు పెరుగుతున్నారు. ఆమె సెలబ్రిటీ స్థాయి గుర్తింపు పొందడంతో ఎక్కడకు వెళ్లినా సారా టెండూల్కర్‌ను చుట్టుముడుతున్నారు. ఈ క్రమంలో ముంబై ఎయిర్‌పోర్టుకు తన వదినతో కలిసి సారా టెండూల్కర్ వెళ్లిన సమయంలో అక్కడ ఉన్న కొందరు జర్నలిస్టులు ఫొటోలు, వీడియోలు తీశారు. అవి తీసిన వ్యక్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ సారా టెండూల్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆమెపై బాడీ షేమింగ్‌కు పాల్పడ్డారు. 'మీరు చాలా అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఇది జర్నలిజం కాదు. మమ్మల్ని ప్రశాంతంగా వదిలేయాలి' అని సారా టెండూల్కర్ విజ్ఞప్తి చేశారు. సారా టెండూల్కర్ స్పందించడంతో వెంటనే ఆ వ్యక్తి వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు. పోస్టును తొలగించిన వ్యక్తిని సారా టెండూల్కర్ అంతటితో వదిలేయకుండా.. 'మీ పోస్టును డిలీట్ చేసి ఉండొచ్చు. కానీ మీలోని అసహ్యకరమైన ఆలోచనా విధానాన్ని ఏమాత్రం మారదు' అని బుద్ధి చెప్పారు.




## ఇండియాకు తిరిగి రానున్న ఫిల్ సాల్ట్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఓపెనింగ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ గాయం నుండి కోలుకుని మళ్లీ ఇండియాకు వస్తున్నాడు. ఏప్రిల్ 18న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బౌండరీ ఆపే ప్రాసెస్‌లో అతని ఎడమచేతి వేలికి తీవ్ర గాయమైంది. దాంతో అతడు లీగ్ మధ్యలోనే హోమ్ కంట్రీకి తిరిగి వెళ్లాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ ఆల్రెడీ ప్లేఆఫ్స్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. నెట్ రన్ రేట్ పరంగా పెద్ద మార్పులు ఏమీ జరగకపోతే వచ్చే మంగళవారం ధరమ్‌శాలలో జరిగే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడటానికి బెంగళూరు టీమ్ రెడీగా ఉంది. ఫ్రైడే రోజు హైదరాబాద్‌లో సన్‌రైజర్స్‌తో జరిగే లాస్ట్ లీగ్ మ్యాచ్‌కు సాల్ట్ అందుబాటులో ఉంటాడా లేదా అనేది ఇంకా క్లారిటీ లేదు. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచుల్లో అతడు రెండు హాఫ్ సెంచరీలు, ఒక 46 రన్స్ స్కోర్ చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఆర్‌సీబీ 13 మ్యాచుల్లో 9 విజయాలతో 18 పాయింట్లు సాధించి టేబుల్ టాప్‌లో కొనసాగుతోంది. లాస్ట్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌పై బెంగళూరు 23 రన్స్ డిఫరెన్స్‌తో సూపర్ విక్టరీ కొట్టింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ నిర్ణీత ఓవర్లలో 222/4 భారీ స్కోర్ సాధించింది. విరాట్ కోహ్లీ 58 రన్స్ చేసి ఐపీఎల్ హిస్టరీలో 9వ సారి ఒకే సీజన్ లో 500 ప్లస్ రన్స్ మార్క్‌ను క్రాస్ చేసి రికార్డ్ క్రియేట్ చేశాడు. వెంకటేష్ అయ్యర్ కేవలం 40 బాల్స్‌లోనే 73 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. దేవదత్ పడిక్కల్ 45 రన్స్, టిమ్ డేవిడ్ 28 రన్స్ చేసి స్కోర్ బోర్డును పరిగెత్తించారు. పంజాబ్ బౌలర్లను ఆర్‌సీబీ బ్యాటర్లు దారుణంగా ఉతికేస్తూ పరుగుల వరద పారించారు. 223 రన్స్ భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ స్టార్టింగ్‌లోనే దెబ్బతింది. భువనేశ్వర్ కుమార్ ఒకే ఓవర్లో ప్రియాంశ్ ఆర్య, ప్రభుసిమ్రన్ సింగ్‌లను అవుట్ చేశాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా త్వరగానే పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, సూర్యాంశ్ షెడ్గే అగ్రెసివ్ బ్యాటింగ్‌తో ఫైట్ బ్యాక్ చేసినా బెంగళూరు బౌలర్లు డెత్ ఓవర్లలో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. జోష్ హేజిల్‌వుడ్ వేసిన 19వ ఓవర్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా మారింది. లాస్ట్ ఓవర్లో రసిక్ సలామ్ దార్ కేవలం 9 రన్స్ ఇచ్చి శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్ వికెట్లు తీసి ఆర్‌సీబీకి అదిరిపోయే విక్టరీని అందించాడు.

# రఘువంశీపై వరుణ్ చక్రవర్తి తీవ్ర ఆగ్రహం

ఐపీఎల్ 2026లో భాగంగా ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠతో పాటు స్టేడియంలో హైవోల్టేజ్ డ్రామాకు వేదికైంది. ముంబై ఇన్నింగ్స్ సమయంలో కేకేఆర్ ప్లేయర్ల మధ్య జరిగిన ఓ పొరపాటు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఫామ్‌లో ఉన్న ముంబై బ్యాటర్ తిలక్ వర్మ ఇచ్చిన ఓ సులువైన క్యాచ్‌ను కేకేఆర్ ఫీల్డర్లు నేలపాలు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఆ క్యాచ్‌ను రెండు చేతులతో సురక్షితంగా అందుకునే సమయానికి వికెట్ కీపర్ అంగ్క్రిష్ రఘువంశీ చేసిన అత్యుత్సాహం వల్ల ఆ క్యాచ్ చేజారింది. ఫీల్డింగ్ సమయంలో వరుణ్ చక్రవర్తి క్యాచ్ కోసం ముందే కాల్ ఇచ్చినప్పటికీ.. అంగ్క్రిష్ రఘువంశీ బంతిని క్యాచ్ పట్టుకోవడానికి వరుణ్ వైపు దూకాడు. ఈ క్రమంలో ఇద్దరు గట్టిగా ఢీకొనడంతో వరుణ్ చక్రవర్తి చేతుల్లో పడిన బంతి కాస్తా కిందపడిపోయింది. తాను పట్టుకున్న క్యాచ్ ను కీపర్ నిర్లక్ష్యం వల్ల చేజార్చుకోవాల్సి రావడంతో వరుణ్ చక్రవర్తి స్టేడియంలోనే రఘువంశీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఊహించని ఘర్షణ, డ్రామాను చూసి స్టేడియంలోని అభిమానులతో పాటు టీవీ ప్రేక్షకులు సైతం షాక్‌కు గురయ్యారు. అయితే ఈ క్యాచ్ డ్రాప్ వల్ల కేకేఆర్ జట్టుకు పెద్దగా నష్టం జరగలేదు. లభించిన లైఫ్ లైన్‌ను ముంబై బ్యాటర్ తిలక్ వర్మ అస్సలు ఉపయోగించుకోలేకపోయాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే ఓ అద్భుతమైన సెంచరీతో ఫామ్‌లో ఉన్న తిలక్.. ఈ మ్యాచ్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. కేవలం 20 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. తిలక్ వర్మ తక్కువ పరుగులు చేయడం ఒకెత్తయితే.. టీ20 మ్యాచ్‌లో వన్డే కంటే ఘోరంగా అత్యంత నిదానంగా బ్యాటింగ్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తిలక్ వర్మ ఈ 20 పరుగులు చేయడానికి ఏకంగా 32 బంతులు ఆడాడు, దీనితో తిలక్ వర్మ స్ట్రైక్ రేట్ కేవలం 62.5 గా నమోదైంది. ఈ మ్యాచ్‌తో తిలక వర్మ ఐపీఎల్ చరిత్రలోనే ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో 30 కంటే ఎక్కువ



బంతులు ఆడి ఇంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేయడం దాదాపు 14 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. ఇంతకుముందు మే 2012లో జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటర్ మైఖేల్ హస్సీ 32 బంతుల్లో కేవలం 19 పరుగులు చేశాడు (స్ట్రైక్ రేట్ 59.37). మళ్లీ ఇన్నాళ్లకు తిలక్ వర్మ అంతటి పేలవమైన ప్రదర్శన చేయడంతో, ఇది అతని టీ20 కెరీర్‌లోనే ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోనుంది.

# ఐపీఎల్ రికార్డులను బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన రికార్డుల పరంపరను కొనసాగిస్తున్నాడు. జైపూర్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విధించిన 221 పరుగుల భారీ టార్గెట్‌ను ఛేదించే క్రమంలో సూర్యవంశీ కేవలం 38 బంతుల్లోనే 93 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలోనే ఒక ఐపీఎల్ సీజన్ లో 500 పరుగుల మార్కును అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు 2018 లో ఢిల్లీ డెర్‌డెవిల్స్ తరపున 20 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన రిషభ్ పంత్ రికార్డును ఈ యువ ఆటగాడు అధిగమించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో కనీసం 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లలో 236.3 అత్యధిక స్ట్రైక్ రేట్‌తో సూర్యవంశీ మొదటి స్థానంలో నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్ లో 50 సిక్సర్లు బాదిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం ఈ 2026 సీజన్ లో ఆయన ఖాతాలో మొత్తం 53 సిక్సర్లు ఉన్నాయి. ఒకే ఇన్నింగ్స్‌లో 10 లేదా అంతకంటే ఎక్కువ సిక్సర్లు రెండుసార్లు కొట్టిన



రేర్ రికార్డును కూడా ఆయన దక్కించుకున్నాడు. తాజా డేటా ప్రకారం, పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు (60 సిక్సర్లు) కొట్టిన జట్టుగా రాజస్థాన్ రాయల్స్ సరికొత్త ఐపీఎల్ రికార్డు నెలకొల్పింది. ఇందులో సూర్యవంశీ ఒక్కడే 37 సిక్సర్లు బాదగా, యశస్వి జైస్వాల్ 12, మిగిలిన టీమ్ సభ్యులు 11 సిక్సర్లు కాంట్రిబ్యూట్ చేశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ జట్టుకు వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 10 సిక్సర్లు, 7 ఫోర్లు) బ్లిస్టరింగ్ స్టార్ట్ ఇచ్చాడు. ఆయనతో పాటు ధ్రువ్ జురెల్ కూడా 38 బంతుల్లో 53 పరుగులతో రాణించడంతో రాయల్స్ జట్టు కేవలం 3 వికెట్లు కోల్పోయి సులువుగా విజయాన్ని అందుకుంది. ఈ అద్భుత విజయంతో రాజస్థాన్ రాయల్స్ టీమ్ 14 పాయింట్లతో ఐపీఎల్ పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి దూసుకెళ్లింది.

# ZEE5 తెలుగు నుంచి "మేము కాప్'లం" అనే మరో ఒరిజినల్ సిరీస్ వచ్చింది

ZEE5 తెలుగు నుంచి ''మేము కాప్'లం'' అనే మరో ఒరిజినల్ సిరీస్ వచ్చింది. రా ఎంటర్‌టైన్‌మెంట్స్ (ప్రొడక్షన్ నెం. 3) బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి నిర్మించిన ''మేము కాప్'లం'' సిరీస్‌కు 'వికటకవి' ఫేమ్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహించారు. ఈ సిరీస్‌లో నాగబాబు కొణిదెల ప్రధాన పాత్రను పోషించారు. గెటప్ శ్రీను, రవి తేజ నన్నిమాల వంటి ప్రముఖ తారాగణం నటించారు. ఈ సిరీస్ మే 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో గురువారం నాడు గ్రాండ్ ప్రివ్యూ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమన్, బండ్ల గణేష్, అజయ్ భూపతి, కోన వెంకట్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ మేరకు తమన్ మాట్లాడుతూ .. 'సాకేత్ ఈ ''మేము కాప్'లం'' సిరీస్‌కు సంగీతం అందించడం ఆనందంగా ఉంది. ఇలాంటి మంచి సిరీస్‌లు, సినిమాలకు సంగీతం అందిస్తుండటం సంతోషంగా ఉంది. సాకేత్ గారి నాన్నగారు మ్యూజిక్ ప్రపంచానికి ఎంతో సేవ చేస్తున్నారు. ధ్రువన్ పాటలు రాయడం ఆనందంగా ఉంది. రవి గారు తీస్తున్న కనకదుర్గ అమ్మవారి మీద చిత్రానికి పని చేస్తున్నాను. మా కోన అన్న, బండ్ల గణేష్ గారు కూడా ఇక్కడకు రావడం సంతోషంగా ఉంది. ఈ సిరీస్ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. అజయ్ భూపతి మాట్లాడుతూ .. '''మేము కాప్'లం'' అనే టైటిల్ కాంట్రవర్సీ అవుతుందేమో అని అనుకున్నాను. కానీ ట్రైలర్ మాత్రం వినోదాత్మకంగా ఉంది. ఇండస్ట్రీలో రవి గారి హవానే నడుస్తోంది. 'మంగళవారం' సినిమాలో గెటప్ శ్రీను నటించాల్సింది. కానీ నేను ఆయన్ను మిస్ చేసుకున్నాను. కామెడీ వెబ్ సిరీస్‌లు చాలా తక్కువగా వస్తున్నాయి. ''మేము కాప్'లం'' సిరీస్ పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను. 17 రోజుల్లోనే ఇలాంటి క్వాలిటీతో తీయడం అంటే మామూలు విషయం కాదు. మే 22న ఈ సిరీస్ రాబోతోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు. బండ్ల గణేష్ మాట్లాడుతూ .. 'ప్రదీప్ నాకు నచ్చాడు. ఆయన తన అమ్మానాన్నను తీసుకు వచ్చి ఇక్కడ కూర్చోపెట్టాడు. అందుకే నాకు ఆయన నచ్చాడు. రవి ఇంత వరకు నాకు ఈ ప్రాజెక్ట్ గురించి చెప్పలేదు. నేను అన్ని విషయాలు చెబుతాను.




కానీ రవి మాత్రం నాకు ఈ సిరీస్ గురించి ఇంత వరకు నాకు చెప్పలేదు. అనురాధ మేడం, కౌముది, శ్రీను ఇలా సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ కంగ్రాట్స్. కేవలం 17 రోజుల్లోనే సిరీస్ తీశారంటే నమ్మలేకపోయా. ఈ సిరీస్ మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. కోన వెంకట్ మాట్లాడుతూ .. 'అనురాధ మేడం ఎప్పుడూ కూడా మంచి కంటెంట్‌ను ఎంచుకుంటారు. ఇదొక రిఫ్రెషింగ్ కంటెంట్‌లా ఉంది. రవికి అన్ని క్రాఫ్టుల మీద పట్టుంది. మార్కెటింగ్‌లో అందరి కంటే ముందుంటాడు. రవి, కౌముది కలిసి చేసిన ఈ సిరీస్ మంచి విజయం సాధించాలి. ప్రదీప్ మంచి దర్శకుడు. ప్రతీ ఒక్కరికీ ఈ సిరీస్ నచ్చుతుంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు, సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత కౌముది మాట్లాడుతూ .. 'మాకు ఈ అవకాశం ఇచ్చిన అనురాధ మేడం గారికి థాంక్స్. ప్రదీప్ గారి వల్లే ఈ ప్రాజెక్ట్ మా వరకు వచ్చింది. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. పొలిటికల్ పనుల్లో బిజీగా ఉన్నా మాకు నాగబాబు గారు డేట్స్ అడ్జస్ట్ చేశారు. గెటప్ శ్రీను గారు ఎంత బిజీగా ఉన్నా మాకు డేట్లు ఇచ్చారు. మాకు ఈ ప్రయాణంలో రవి గారు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. మా సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. నిర్మాత బీవీఎస్ రవి మాట్లాడుతూ .. 'మాకు అండగా నిలిచన జీ5 టీం, అనురాధ గారికి థాంక్స్. శోభన్, చాణక్య వర్మ ఈ కథను చెప్పారు. ప్రదీప్ నాకు అప్పుడు. నా 30 ఏళ్లలో ప్రదీప్ లాంటి ఓ డైరెక్టర్‌ని చూడలేదు. కోడి పోవడం, దాన్ని పట్టుకునేందుకు ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు రంగంలోకి దిగుతారు. గెటప్ శ్రీను గొప్ప నటుడు. రవి, శ్రీను కలిసి చేసిన పర్ఫామెన్స్ అదిరిపోతుంది. అన్ని డిపార్ట్మెంట్‌ల సహకారం తోనే 17 రోజుల్లో షూటింగ్ చేశాం. నాగబాబు గారు ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతోనే మా సిరీస్ స్థాయి, విలువ పెరిగింది. సాకేత్ మాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. ధ్రువన్ మంచి లిరిక్స్ ఇచ్చారు. మే 22 నుంచి మా సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. మా సిరీస్ ఆనందంగా, ఆహ్లాదంగా, సరదాగా ఉంటుంది. అందరూ చూసి విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. జీ5 బిజినెస్ హెడ్ అనురాధ మాట్లాడుతూ .. 'ఈ ఏడాదిలో మా నుంచి వచ్చిన ప్రతీ కంటెంట్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఎంటర్టైన్ చేస్తూనే ఉన్నాం. ''మేము కాప్'లం'' చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఈ సిరీస్ ఆద్యంతం వినోదభరితంగా ఉంటుంది. కోడి పందెలు, సంక్రాంతి సీజన్, గ్రామీణ వాతావరణాన్ని చూపించాం. ప్రదీప్ గారితో, బీవీఎస్ రవి గారితో మా సంస్థకి ఎంతో అనుబంధం ఉంది. మే 22 నుంచి మా సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.

అందరూ చూసి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను' అని అన్నారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ .. ''మేము కాప్'లం' సిరీస్‌ను ప్రతీ ఒక్కరి సపోర్ట్‌తోనే ఇంత వేగంగా పూర్తి చేయగలిగాం. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన శోభన్, చాణక్య, కిశోర్, సెల్వ, సాకేత్ ఇతర టెక్నీషియన్లకు, ఆర్టిస్టులందరికీ థాంక్స్. ఈ జర్నీలో అండగా నిలిచిన బీవీఎస్ రవి గారికి, కౌముదికి, అనురాధ గారికి థాంక్స్. చాణక్య మా 'వికటకవి'కి కూడా స్క్రీన్ ప్లే రాశారు. ప్రదీప్ అంటే రాజ్ కుమార్ కూడా ఉంటాడు. నా డైరెక్షన్ టీంకు థాంక్స్. గెటప్ శ్రీను గారు మాకెంతో సపోర్ట్ చేశారు. నటుడు రవి చాలా మంచి వ్యక్తి. మా జర్నీలో నాగబాబు గారు అండగా నిలిచారు. ఆయన వల్లే ఈ ప్రాజెక్ట్‌కి ఈ స్థాయి వచ్చింది.

మే 22న మా సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సాకేత్ కొమండురి మాట్లాడుతూ .. ''మేము కాప్'లం'' సిరీస్‌కి పని చేయడం ఆనందంగా ఉంది. రా ఎంటర్టైన్మెంట్స్ నుంచి రవి గారు, కౌముదికి థాంక్స్. ప్రదీప్ గారు చాలా కూల్‌గా ఉంటారు. ధ్రువన్ మంచి లిరిక్స్ ఇచ్చారు. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్. మే 22 నుంచి మా సిరీస్ స్ట్రీమింగ్ అవుతుంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు. కిరిటీ దామరాజు మాట్లాడుతూ .. ''మేము కాప్'లం'' సిరీస్‌లో నటించినందుకు ఆనందంగా ఉంది. రా ఎంటర్టైన్మెంట్స్ ఇలానే కొత్త వారికి అవకాశం ఇస్తూ ఉండాలని కోరుకుంటున్నాను. మరో సీజన్ కూడా త్వరలోనే రావాలని కోరుకుంటున్నాను. మళ్లీ పండగ వచ్చేలోపు ఇంకో సీజన్ రావాలని, అంత పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. రీతూ చౌదరి మాట్లాడుతూ .. 'జీ5తోనే నా కెరీర్ స్టార్ట్ అయింది.

ఇప్పుడు మళ్లీ ఈ సిరీస్‌తో ఆడియెన్స్ ముందుకు వస్తుండటం ఆనందంగా ఉంది. ప్రదీప్ గారు చాలా కూల్ డైరెక్టర్. మాకు ఈ అవకాశం ఇచ్చిన రవి గారు, కౌముది, ప్రదీప్ గారికి థాంక్స్' అని అన్నారు. నటుడు రవితేజ మాట్లాడుతూ .. 'మాలాంటి కొత్త వారిని ఎంకరేజ్ చేస్తున్న జీ5 టీంకు థాంక్స్. గత ఏడాది నాకు ఎన్నో చేదు అనుభవాలు ఎదురయ్యాయి. దీనావస్థ స్థితిలో ఉన్నప్పుడు బీవీఎస్ రవి గారు వచ్చి నన్ను, శోభన్‌ను పైకి తీసుకు వచ్చారు. మాకు ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మే 22 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. గెటప్ శ్రీను మాట్లాడుతూ .. 'మా కోసం వచ్చిన కోన గారికి, అజయ్ భూపతి గారికి, బండ్ల గణేష్ గారికి, తమన్ గారికి థాంక్స్. క్రమశిక్షణ ఉంటేనే ఇక్కడ ఉండగలం. బీవీఎస్ రవి గారు అందరినీ ఒకే రకంగా చూస్తుంటారు. ఆయన చాలా గొప్ప వ్యక్తి. నటుడు రవి చాలా సెన్సిటివ్ పర్సన్. అతని పర్ఫామెన్స్‌లో కూడా ఆ సున్నితత్వం ఉంటుంది. మాకు కంటిన్యూగా అవకాశం ఇస్తున్న అనురాధ గారికి థాంక్స్. 17 రోజుల్లోనే షూటింగ్ చేయడం అంటే అంత ఈజీ కాదు. ప్రదీప్ గారికి ప్రతీ ఫ్రేమ్, ప్రతీ క్రాఫ్ట్ మీద క్లారిటీ ఉంటుంది. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మే 22న మా సిరీస్ రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.




## #చిరుబాబీ2 / #చిరు158, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నాగబాబు సమక్షంలో అత్యంత ఘనంగా జరిగిన చిత్ర ప్రారంభోత్సవం

**మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి క్రేజీ కాంబినేషన్ లో వచ్చిన 'వాల్తేర్ వీరయ్య' సంచలనాత్మక మాస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ ద్వయం మరో భారీ ప్రాజెక్ట్ - #చిరుబాబీ2 / #చిరు158 తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె నారాయణ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. కన్నడ, తమిళ, హిందీ భాషల్లో పలు భారీ ప్రాజెక్టులను అందించిన తర్వాత, కేవీఎన్ ప్రొడక్షన్స్ వారి తొలి తెలుగు చిత్రం ఇది.**

ఇప్పటికే వరుస అప్డేట్స్‌తో భారీ అంచనాలు సృష్టించిన ఈ చిత్రం నేడు ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నాగబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమం మరింత వైభవంగా మారింది. ఈ మెగా త్రయం వేదికను పంచుకోవడం అభిమానులకు కనులవిందు చేసింది. పవన్ కళ్యాణ్ క్లాప్‌బోర్డ్ కొట్టగా, సుష్మిత కొణిదెల కెమెరా స్విచ్ ఆన్ చేశారు. వి.వి. వినాయక్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. బి. గోపాల్, కోదండరామి రెడ్డి, నాగబాబు చిత్ర బృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ దర్శకులు, నిర్మాతలు హాజరయ్యారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నుంచి లోహిత్ తన బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాస్ ప్రేక్షకుల అభిరుచిని బాగా అర్థం చేసుకున్న దర్శకుడు బాబీ కొల్లి ఈసారి మరింత భారీ కథను సిద్ధం చేశారు. మ్యాసీవ్ స్కేల్, ఇంటెన్సిటీ తో నిండిన ఈ కథలో చిరంజీవి తన కెరీర్‌లోనే అత్యంత పవర్‌ఫుల్ పాత్రల్లో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన ఆయన జిమ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వీడియో ఈ సినిమా కోసం ఆయన ఎంత అంకితభావంతో సిద్ధమవుతున్నారో స్పష్టం చేసింది. ఈ చిత్రంలో మలయాళ నటి అనస్వర రాజన్ కీలక పాత్రలో నటించనున్నారు. #ChiruBobby2 కోసం టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సంగీత సంచలనం ఎస్. థమన్ సంగీతం అందిస్తుండగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తిక్ కన్నన్ విజువల్స్‌ను అద్భుతంగా ఆవిష్కరించనున్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా అవినాశ్ కొల్లా, ఎడిటర్‌గా ఆంటోని రూబెన్ పని చేస్తున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందించగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి ఎడిషనల్ స్క్రీన్‌ప్లే రైటర్లుగా పనిచేస్తున్నారు. హిలేరియస్ రైటింగ్ తో పొందిన భాను–నందు ద్వయం ఈ చిత్రానికి డైలాగ్స్ రాస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రేపటి నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది.

## లెజెండరీ పీఆర్ఓ, ప్రముఖ చలనచిత్ర పాత్రికేయులు బీఏ రాజు గారి 5వ వర్ధంతి (మే 21) సందర్భంగా ఆయన సేవలకు నివాళి

చిత్ర పరిశ్రమతో పాటు అభిమానులు సైతం బీఏ రాజు గారి స్ఫూర్తివంతమైన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మే 21న ఆయన అయిదవ వర్ధంతి సందర్భంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ఆయన వేసిన చెరగని ముద్రను గుర్తు చేసుకుందాం. నలభై ఏళ్లకు పైగా సాగిన కెరీర్‌తో బీఏ రాజు గారు ఒక గొప్ప మార్గదర్శకుడిగా నిలిచారు. ఫిల్మ్ జర్నలిస్ట్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, మ్యాగజైన్, వెబ్‌సైట్ హెడ్, నిర్మాతగా ఆయన ఎనలేని సేవలు అందించారు. లెజెండరీ సూపర్ స్టార్ కృష్ణ గారికి పీఆర్‌ఓగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, అద్భుతంగా పబ్లిసిటీ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్ట్‌గా ఎదిగి, సూపర్ హిట్ వీక్లీ, క్రేజీ వరల్డ్ వంటి పత్రికలకు సంపాదకుడిగా పనిచేశారు. సినిమా పట్ల ఆయనకున్న అంకితభావం, అభిరుచి ప్రతి దశలోనూ కనిపించాయి. జర్నలిజానికే పరిమితం కాకుండా సూపర్ హిట్ ఫ్రెండ్స్, ఆ తర్వాత ఆర్జే సినిమాస్ బ్యానర్ల పై నిర్మాతగా మారారు. 'ప్రేమలో పవని కళ్యాణ్', 'చంటిగాడు', 'లవ్లీ', 'వైశాఖం' వంటి గుర్తుండిపోయే చిత్రాలను అందించారు. తన సతీమణి, దివంగత బి. జయ గారితో కలిసి నిర్మించిన చిత్రాలు ప్రేక్షకుల హృదయాలకు చేరువయ్యాయి. కథ చెప్పడంలో, సినిమా నిర్మాణంలో ఆయనకున్న నైపుణ్యం వాటిలో స్పష్టంగా కనిపిస్తుంది. తన కెరీర్‌లో ఎందరో ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నారు. దర్శకులు, నటులు, టెక్నీషియన్లకు విలువైన సలహాలు, మద్దతు ఇచ్చారు. ఆయన వృత్తి నిబద్ధత, నిజాయితీ ఆయనకు అందరి గౌరవాన్ని సంపాదించి పెట్టాయి. సినిమాపై ఆయనకున్న విస్తృతమైన జ్ఞానం, అంకితభావం స్ఫూర్తిని ఇస్తాయి. ఎవర్‌గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ గారు, సూపర్ స్టార్ మహేష్ బాబు గారితో బీఏ రాజు గారికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఎందరో జర్నలిస్టులకు మార్గదర్శిగా ఉన్న ఆయన వారసత్వం నేటి తరం ఫిల్మ్ మేకర్లను, మీడియా ప్రతినిధులలో కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా సినిమాపై అపారమైన ప్రేమతో, తెలుగు సినిమా సంస్కృతిని సుసంపన్నం చేసిన బీఏ రాజు గారి స్మృతికి నివాళులు అర్పిస్తున్నాం. ఆయనను దగ్గరగా చూసిన వారి మనసుల్లో



ఆయన స్ఫూర్తి సజీవంగా ఉంటుంది. తెలుగు చలన చిత్ర పాత్రికేయ రంగానికి బీఏ రాజు గారు చేసిన విశిష్ట సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయి.

## అంగరంగ వైభవంగా సినీ ప్రముఖుల చేతుల మీదగా "ఆత్మకథ" టైటిల్ & ట్రైలర్ లాంచ్ ఈవెంట్

వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సోమేష్ నిర్మాతగా శ్రీనివాస్ బండ్రెడ్డి రచనా దర్శకత్వంలో రానున్న



చిత్రం ఆత్మ కథ – యాన్ అన్ టోల్డ్ స్టోరీ. సినీ ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదగా ఈ చిత్ర టైటిల్, అలాగే ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. జెమిని సురేష్ హీరోగా రూప హీరోయిన్ గా చేయగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వి, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ గారు, నటుడు కె.వి ప్రదీప్, నటి కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. శ్రేయాంశ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ... "నేను ఇతర భాషలలో కూడా సినిమాలు చేశాను. ప్రతి సినిమాకు నా వెనుక ఉండి నన్ను సపోర్ట్ చేస్తూ వచ్చిన వ్యక్తి మా అన్నయ్య ప్రసన్న గారు. చెప్పిన బడ్జెట్ లో ఒక సినిమా చేశాను అంటే దానికి ఎంతో మంది సహకారం ఉండటం వల్లనే. అలాగే చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో నాకు ఎంతో సహాయం చేసిన వ్యక్తి రామకృష్ణ అన్నయ్య. ఈ చిత్ర నిర్మాత మా ఇంటి ఓనర్, ఆయన కుమారుడే ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. సినిమాకు డబ్బింగ్ తప్పించి మిగతా అన్ని పనులు నేను ఇంట్లోనే చేసుకుంటాను. మా పిల్లలు కూడా మంచి టెక్నీషియన్స్. దాని వల్ల నా నిర్మాతకు బడ్జెట్ తగ్గుతుంది. నా ప్రతి కథ, డైలాగ్స్ నేనే రాసుకుంటా. పోస్ట్ ప్రొడక్షన్ నేనే చేసుకుంటా. నిర్మాత ఇచ్చిన డబ్బు తీసుకున్నాను. కళామ్మ తల్లి నాకు, నా కుటుంబానికి అన్నం పెట్టింది. చాలా చిన్న స్థాయి నుండి ఇక్కడ వరకు వచ్చాను. నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాను. సినిమాకు నటీనటులు, సంకేతాక నిపుణులు సినిమాకు బాగా సహకరించారు. ఈ సినిమాను అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.



## శరవేగంగా సాగుతున్న అభిషేక్ నామా 'నాగబంధం' పోస్ట్-ప్రొడక్షన్ పనులు

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న మైథలాజికల్ యాక్షన్-అడ్వెంచర్ 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్' పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు అభిషేక్ నామా, హీరో విరాట్ కర్ణ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రం ప్రతి ప్రమోషనల్ అప్డేట్‌తో దేశవ్యాప్తంగా ఆకట్టుకుంటుంది. భారతీయ పురాణాలు, అడ్వెంచర్, ప్రాచీన రహస్యాలు, దైవిక శక్తులు, హై-ఆక్టేన్ యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఇప్పటివరకు చూడని సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. ఎన్ఐకే స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ సమర్పిస్తోంది. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. వర్షం, చీకటి, అగ్నిజ్వాలల మధ్య విరాట్ కర్ణ కనిపించిన తీరు సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. ఆయన చేతిపై పడగ విప్పిన విషసర్పం, మరో చేతిలో కత్తి, నేపథ్యంలో కనిపించే సముద్ర యుద్ధ వాతావరణం, ట్రైబల్ పోరాటాలు, మెరుపులు, అగ్నిజ్వాలలు కలిసి చిత్రంలోని భారీ స్థాయి యాక్షన్‌ను సూచిస్తున్నాయి. ఈ పోస్టర్ సినిమాకి ఉన్న విజువల్ గ్రాండియర్‌ను మరోసారి చాటిచెప్పింది. ఈ చిత్రంలోని హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలకు అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన యాక్షన్ డైరెక్టర్ వ్లాడ్ రింబర్గ్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. భారీ ట్రైబల్ యుద్ధాలు, సముద్ర పోరాటాలు, నీటి అడుగున జరిగే యాక్షన్ ఎపిసోడ్లు, ఇప్పటివరకు భారతీయ సినిమాల్లో చూడని అడ్వెంచర్ సెట్‌పీసులు ఈ చిత్రంలో ఉండనున్నాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియోలు ఈ చిత్రానికి పని చేస్తున్నాయి. ప్రాచీన దేవాలయాలు, మిస్టికల్ ప్రపంచాలు, భారీ యుద్ధ ఘట్టాలు, దైవిక శక్తులతో కూడిన సన్నివేశాలను అత్యాధునిక సాంకేతికతతో తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం కృషి చేస్తోంది.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 68-5-1/1,Near Municipal Complex , Patamata,N.T.R , Andhra Pradesh-520010 .Editor : Sudheer kumar katepally ph: 9000657700, PRGI NO: APTEL/26/A2264